

మేదర మహేంద్ర సంఘం ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ

## ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు మేదర మహేంద్ర సంఘం మద్దతు

- భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రతిన

మిర్యాలగూడ, నవంబర్ 11: మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావుకు తాము పూర్తిగా మద్దతు తెలుపుతున్నామని, రాబోయే ఎన్నికల్లో ఆయన విజయం కోసం కృషి చేస్తామని మేదర మహేంద్ర సంఘం నాయకులు ప్రకటించారు. శనివారం పట్టణంలో మేదర మహేంద్ర సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి నోముల నరేందర్, జిల్లా నాయకులు నోముల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు జొర్రిగల నాగరాజు మాట్లాడారు. సీఎం కేసీఆర్ సామాజిక వర్గాలను ఆదుకున్నారన్నారు. సంఘ భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే భాస్కర్‌రావు రూ.5లక్షలు, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ నిధుల నుంచి రూ.5లక్షలు అందించినట్లు చెప్పారు. తమ సంఘానికి అన్ని విధాలుగా అండగా ఉంటున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. అనంతరం ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు కోన శ్రీనివాస్, నర్సింగరావు, జొర్రీగల అంజయ్య, సైదులు, భిక్షపతి, సంఘం సభ్యులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**PLOT FOR SALE**
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**WANTED**
★రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ నల్గొండలో షాపింగ్ మాల్స్ కొరకు పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్ అర్జెంటుగా కావలెను. 12 గంటల Duty. సంప్ర: 8500199996, 9866949219
NT-320232

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**WANTED**
★*హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం॥లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244-All

**KIDNY STONES**
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

**BUSINESS OFFER**
★మా ఫ్రాంచైజీ ద్వారా ఇంట్లో ఉంటూ Onlineలో మా Products Sales చేస్తూ రోజుకు 1500 to 2000 వరకు సంపాదించుకోండి. Investment: 35,000/-. 8885714703.
NT-320361-All

**DISTRIBUTORS WANTED**
★Wanted 4G బ్రాండ్ పరోటా (Parota) ప్యాకెట్స్ మార్కెటింగ్ మరియు సేల్స్ కొరకు మండలాలు మరియు జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. 8074422844.
NT-320905-All

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |

# బీఆర్ఎస్‌ను గెలిపించి సంక్షేమాన్ని కొనసాగించాలి

- అభివృద్ధి, సంక్షేమానికి నిరంతరం కృషి
- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, నవంబర్ 11: సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని, అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించేందుకు మరో మారు తనకు అవకాశం కల్పించాలని మిర్యాలగూడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు కోరారు. శనివారం పట్టణంలోని సుందర్‌నగర్, రంగ్రీజ్‌బజార్, మెయిన్‌బజార్, రంగన్నకాలనీ, ముత్తిరెడ్డికుంట, వినోభానగర్, అశోక్‌నగర్, రెడ్డికాలనీ, బాపూజీనగర్, వడ్డెరగూడెం, గాయత్రీనగర్, హనుమాన్‌పేట ప్రాంతాల్లో ప్రగతి యాత్ర నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని మహిళలు, యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి డప్పు వాయిద్యాలు, కోలాటాలు, కళాకారుల విన్యాసాలతో ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి మిర్యాలగూడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలను ఆదుకోవడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు. పార్టీ మ్యానిఫెస్టోను వందశాతం అమలు చేస్తామన్నారు. మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, ప్రధాన రహదారులు, జంక్షన్ల అభివృద్ధి చేశామని, దాంతో పాటు అన్ని వర్గాల వారికోసం భవనాలు, ప్రజల సౌకర్యార్థం అనేక నిర్మాణాలు చేపట్టినట్లు చెప్పారు. పట్టణంలోని 7,18, 19, 20, 21,22, 28, 36,37 వార్డుల్లో కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అన్ని సామాజిక వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో సంక్షేమం, అభివృద్ధిని మరింతగా విస్తరించేందుకు కారు గుర్తుకు ఓటు వేసి తనను మూడో సారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, బీఆర్ఎస్ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు వంగాల నిరంజన్, పత్తిపాటి సంజాతానవాబ్, ఇలియాస్, ఎండీ. సాదేఖాబేగంఖాదర్, బల్లెం దేవకమ్మాఅయోధ్య, నాయకులు వేముల దుర్గారావు, కందగట్ల అశోక్, కుప్పాల సుబ్బారావు, కోటేశ్వర్‌రావు, సందేశి అంజన్‌రాజు, పిన్నబోయిన శ్రీనివాస్, పండుగ క్రాంతి పాల్గొన్నారు.


మిర్యాలగూడ పట్టణంలో ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు


అశోక్‌నగర్‌లో ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రచారంలో పాల్గొన్న ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు

### నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే భాస్కర్‌రావు దీపావళి శుభాకాంక్షలు

మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు దీపావళి శనివారం శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో, సుఖసంతోషాలతో ఇంటిల్లిపాది పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అందరి బతుకుల్లో అలుముకున్న అజ్ఞానపు చీకట్లు వైదొలగాలని, దీపావళి దివ్యకాంతులు వెలుగాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అందరి కష్టాలు వైదొలగాలని కోరారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరవేయాలి

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు నల్లమోతు చైతన్య, వేదికపై ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, నవంబర్ 11: సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ వివరించాలని మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వేములపల్లి మండలంలోని 12 గ్రామపంచాయతీలకు చెందిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని కేసీఆర్ బీమా, ఆసరా పింఛన్ల పెంపు, రైతుబధు సాయం పెంపు, అన్నపూర్ణ, సౌభాగ్యలక్ష్మి, కేసీఆర్ ఆరోగ్యరక్ష పథకాలతో పాటు రూ.400కే గ్యాస్ సిలిండర్ అందించే విషయాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటికే రైతుబంధు, దళితబంధు, బీసీ, మైనార్టీలకు ఆర్థిక సాయం, సీఎంఆర్ఎఫ్, కేసీఆర్ కిట్, పార్టీ ఇన్సూరెన్స్ వంటి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారిని కలిసి మ్యానిఫెస్టోను వివరించాలన్నారు. ఈ నెల 30 వరకు ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో, అంకితభావంతో పనిచేయాలని కోరారు. ప్రజల సంక్షేమం కోసం తాను సీఎం కేసీఆర్‌ను ఒప్పించి దళిత బంధు, బీసీబంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మి పథకం వంటి సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో అత్యధిక మందికి అందించామని, రాబోయే రోజుల్లో అందరికీ అందించే బాధ్యత తనదేనని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, జడ్పీటీసీ ఇరుగు మంగమ్మావెంకటయ్య, రైతు సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నల్లమోతు చైతన్య, నల్లమోతు సిద్ధార్థ, చిర్రమల్లయ్యయాదవ్, పేరాల కృపాకర్‌రావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు